


# కర్త

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యము : గలతీ 4:1** - వారసుడు అన్నింటికీ కర్తయైయున్నను

1. **సృష్టికర్త : Genesis(ఆదికాండము) 14:19**

అప్పుడతడు అబ్రామును ఆశీర్వదించి ఆకాశమునకు భూమికిని **సృష్టికర్త**యును సర్వోన్నతుడునైన దేవునివలన అబ్రాము ఆశీర్వదింపబడునుగాక అనియు,

2. **విశ్వాసమునకు కర్త : Hebrews(హెబ్రీయులకు) 12:2**

మనముకూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి **విశ్వాసమునకు కర్తయు** (మూలభాషలో-సేనాధిపతియు) దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.

**3. రక్షణకర్త : Psalms(కీర్తనల గ్రంథము) 42:5**

నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము. ఆయనే నా **రక్షణకర్త** అనియు నా దేవుడనియు చెప్పుకొనుచు ఇంకను నేను ఆయనను స్తుతించెదను.

**4. నిరీక్షణకర్త : Romans(రోమీయులకు) 15:13**

కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు **నిరీక్షణకర్తయగు** దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక.

**5. ఆదరణకర్త : John(యోహాను సువార్త) 15:2**

తండ్రియొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు **ఆదరణకర్త**( లేక,ఉత్తరవాది) అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును.

**6. ఆలోచనకర్త : Isaiah(యెషయా గ్రంథము) 9:6**

ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు **ఆలోచనకర్త** బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.




**7. సహాయకర్త : Hosea(హోషేయ) 13:9**

ఇశ్రాయేలూ, నీ **సహాయకర్త**నగు నాకు నీవు విరోధివై నిన్ను నీవే నిర్మూలము చేసికొనుచున్నావు.

**8. శాసనకర్త : Isaiah(యెషయా గ్రంథము) 33:22**

యెహోవా మనకు న్యాయాధిపతి యెహోవా మన **శాసనకర్త** యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును.

**9. స్వాస్థ్యకర్త : Ezekiel(యెహెజ్కేలు) 21:27**

నేను దానిని పడద్రోయుదును పడద్రోయుదును పడద్రోయుదును; దాని **స్వాస్థ్యకర్త** వచ్చువరకు అదియు నిలువదు, అప్పుడు నేను దానిని అతనికిచ్చెదను.

**10 . ఆస్తికర్త : Genesis(ఆదికాండము) 15:2**

అందుకు అబ్రాముప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిననేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే; దమస్కు ఎలీయెజెరే నాయింటి **ఆస్తికర్త**యగును గదా

**11. న్యాయకర్త : Job(యోబు గ్రంథము) 9:15**

నేను నిర్దోషినై యుండినను ఆయనకు ప్రత్యుత్తరము చెప్పజాలను **న్యాయకర్త**యని నేనాయనను బతిమాలుకొనదగును.

**12 . విచారణకర్త : Genesis(ఆదికాండము) 39:4**

యోసేపుమీద అతనికి కటాక్షము కలిగెను గనుక అతని యొద్ద పరిచర్య చేయువాడాయెను. మరియు అతడు తన యింటిమీద **విచారణకర్త**గా అతని నియమించి తనకు కలిగినదంతయు అతనిచేతి కప్పగించెను.

**13. ఓర్పునకు కర్త : • Romans(రోమీయులకు) 15:6**

క్రీస్తుయేసు చిత్తప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు **ఓర్పునకును ఆదరణకును కర్త**యగు దేవుడు మీకు అనుగ్రహించును గాక.

**14. ప్రేమకు కర్త : 2 కొరింథి 13 : 11**

ప్రేమ సమాధానములకు కర్త యగు దేవుడు మీకు తోడైయుండును

**15. లయకర్త : Nahum(నహూము) 2:1**

**లయకర్త** నీమీదికి వచ్చుచున్నాడు, నీ దుర్గమునకు కావలికాయుము,* మార్గములో కావలియుండుము, నడుము బిగించుకొని బహుబలముగా ఎదిరించుము,

**• Proverbs(సామెతలు) 8:21**

**నన్ను (యెహోవా) ప్రేమించువారిని ఆస్తికర్తలుగా చేయుదును** వారి నిధులను నింపుదును.

**• Proverbs(సామెతలు) 13:22**

**మంచివాడు తన పిల్లల పిల్లలను ఆస్తికర్తలనుగా చేయును** పాపాత్ముల ఆస్తి నీతిమంతులకు ఉంచబడును.





- **Isaiah(యెషయా గ్రంథము) 61:7**

మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందు దురు నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు వారు తమ **దేశములో రెట్టింపుభాగమునకు**

- **Nahum(నహూము) 2:1**

**లయకర్త** నీమీదికి వచ్చుచున్నాడు, నీ దుర్గమునకు కావలికాయుము,* మార్గములో కావలియుండుము, నడుము బిగించుకొని బహుబలముగా ఎదిరించుము,

ముగింపు :

- **Job(యోబు గ్రంథము) 16:2**

ఇట్టి మాటలు అనేకములు నేను వినియున్నాను **మీరందరు బాధకే కర్తలుగాని ఆదరణకు కర్తలుకారు.**

- **1 Corinthians(మొదటి కొరింథీయులకు) 14:33**

ఆలాగే పరిశుద్ధుల సంఘములన్నిటిలో **దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్తకాడు.**